సాక్షి
ఏలూరు
బుధవారం । 16 । ఆగస్టు । 2023



ఆహ్లాదభరితంగా 'హై టీ'

కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మంగళ వారం 'హై టీ' కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అధికారులు కుటుంబ సభ్యులతో కలిసి కార్యక్రమానికి హాజరయ్యారు. 8లో ▸



పశు పోషణ.. ఆరోగ్య సంరక్షణ

పశు పోషణలో ఆరోగ్య సంరక్షణ ముఖ్యమని, ఆరోగ్య విషయంలో అశ్రద్ధ వహిస్తే పాల దిగుబడి పడిపోయే ప్రమాదం ఉందని పశు వైద్యులు హెచ్చరిస్తున్నారు. 8లో ▸

శంకరమఠంలో విశేష పూజలు



తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలోని శంక రమఠంలో శ్రీ ఉమా చంద్రమౌ ళీశ్వరస్వామికి, సర్వమంగ ళమ్మవారికి మంగళ వారం విశేష పూజలు, అభిషేకాలు, కుంకు మార్చనలు జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

న్యూస్‌రీల్

ఇక శ్రీవారి సేవా టికెట్లన్నీ ఆన్‌లైన్‌లోనే



ద్వారకాతిరుమల: రాష్ట్రంలోని ప్రముఖ దేవాల యాల్లో ఒకటైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటే శ్వర స్వామి సేవా టికెట్లన్నీ సెప్టెంబర్ 1 నుంచి ఆన్‌లైన్ ద్వారా మాత్రమే విక్రయించనున్నారు. ప్రస్తుతం స్వామివారి నిత్యార్జిత కల్యాణం, ఆర్జిత బ్రహ్మోత్సవం, అష్టోత్తరం, సుప్రభాత సేవా టికెట్లను కొన్నింటిని మాత్రమే ఆన్‌లైన్ ద్వారా విక్రయిస్తున్నారు. మిగిలిన వాటిని ఆలయ ఆవరణలోని టికెట్ కౌంటర్ల ద్వారా భక్తులకు అందజేస్తున్నారు. వచ్చే నెల 1 నుంచి ఈ సేవా టికెట్లన్నింటినీ ఆన్‌లైన్ www. aptemples.ap.gov.in ద్వారా మాత్రమే విక్రయించాలని దేవాదయ శాఖ అధికారులు నిర్ణయించారు. భక్తులు ఈ ఆన్‌లైన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆలయ ఈఓ వేండ్ర త్రినాథరావు కోరారు.

అంబేడ్కర్ ఆశయాలు యువతకు ఆదర్శం

పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి



తణుకులో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి కారుమూరి

తణుకు అర్బన్: రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలను యువత ఆద ర్శంగా తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు సజ్జాపురం 27వ వార్డు శివాలయం వీధిలో మంగళవారం జైభీమ్ యూత్ ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని మంత్రి కారుమూరి ప్రారంభించి మాట్లాడారు. అంబేడ్కర్ రూపొందించిన రాజ్యాంగం పేద బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిం దన్నారు. అంబేడ్కర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు పెద్దపీట వేస్తున్నారని, ఆ వర్గాలను అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తున్నారని స్పష్టం చేశారు. ఒక బీసీ కావడం తోనే తనకు కూడా మంత్రి పదవిని సీఎం జగ న్‌మోహన్‌రెడ్డి ఇచ్చారని గుర్తుచేశారు. ఈ సం దర్భంగా విగ్రహదాత మంత్రి కారుమూరికి జైభీమ్ యువత ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలి పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, ఇల్లింద్రపర్రు సొసైటీ అధ్యక్షులు మల్లిరెడ్డి నాగార్జున, రేలంగి రాంబాబు, కారుమంచి యోహాన్, జైభీమ్ యువత నాయకులు కొల్లి బాబు, చదలవాడ సురేష్, ఖండవల్లి పవన్, కొల్లి వినయ్ తదిత రులు పాల్గొన్నారు.

సమరయోధుల స్ఫూర్తి ఆదర్శం కావాలి



గౌరవవందనం స్వీకరిస్తున్న నిట్ అధికారులు

తాడేపల్లిగూడెం: స్వాతంత్య్రం సమరయో ధుల స్ఫూర్తిని, జాతీయభావాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని ఏపీ నిట్‌లో మంగళ వారం జరిగిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో వక్తలు పిలుపునిచ్చారు. ఏపీ నిట్ డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డాక్టర్ జీఆర్కే శాస్త్రి మాట్లా డుతూ స్వాతంత్య్రం కోసం బ్రిటిష్ పాలకు లను ఎదిరించి ప్రాణత్యాగాలను చేసిన మహ నీయులను యువత గుర్తుచేసుకొని నవభారత నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. అంతర్జాతీయంగా వస్తున్న మార్పులకు అను గుణంగా విభిన్న ఆలోచనలు చేస్తూ కొత్త ప్రాజె క్టులు, పరిశోధనలు చేపట్టాలన్నారు. రిజిస్ట్రార్ దినేష్ పి.శంకరరెడ్డి, డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ జీబీ.వీరేష్‌కుమార్ మాట్లాడుతూ స్వాతంత్య్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన మహనీ యుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. నిట్ పూర్వ విద్యార్థులు సుంద ర్‌రాజు, విష్ణు డ్రోన్ ద్వారా జాతీయ పతాకం ఎగురవేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

సమరయోధుల కలలు సాకారం చేద్దాం

- మంత్రి పినిపే విశ్వరూప్
- జాతీయ జెండా ఆవిష్కరించిన ఇన్‌చార్జ్ మంత్రి విశ్వరూప్
- ఆకట్టుకున్న వివిధ శాఖల శకటాల ప్రదర్శన
- అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

ఏలూరు(మెట్రో): దేశ స్వాతంత్య్రం కోసం సర్వస్వం త్యాగం చేసిన ఆనాటి స్వాతంత్య్ర సమరయోధుల కలలను సాకారం చేసేందుకు దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి పినిపే విశ్వరూప్ పిలుపునిచ్చారు. స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో మంగళవారం 77వ స్వాతంత్య్ర దినోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకల్లో మంత్రి పినిపే విశ్వరూప్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. నవరత్నాల కార్యక్రమంతో ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అర్హులైన లబ్ధిదారులకు అందిస్తు న్నామన్నారు. ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడంతోపాటు, చెప్పని అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ నిరుపేదల జీవన ప్రమాణ స్థాయిని పెంచామన్నారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా పాలనలో విప్లవా త్మకమైన మార్పులు తీసుకొచ్చామని చెప్పారు. విద్య, వైద్య రంగాలలో అనేక సంస్కరణలు తీసు కొచ్చామని.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు సామజిక న్యాయం చేశామని, సంక్షేమ పథకాలు మహిళల పేరుమీద మంజూరు చేశామన్నారు. నవర త్నాల ద్వారా పేదలందరికీ ఇళ్ల పథకంలో 1,15,488 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు అం దించామని, ఇళ్ల స్థలాల కోసం రూ.524 కోట్లతో 1,221 ఎకరాల భూమిని కొనుగోలు చేశామని తెలిపారు. జిల్లాలో 2,66,295 మందికి ప్రతి నెల రూ.63.85 కోట్లు సామజిక పెన్షన్లుగా చెల్లిస్తున్నా మన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధికి 32 వేల డ్వాక్రా సంఘాలకు రూ.1952 కోట్లు రుణాలుగా అందించా మని, వైఎస్సార్ ఆసరా పథకంలో 35,748 స్వయం సహాయక సంఘాలకు రూ.1641 కోట్లు మంజూరు చేశామన్నారు. జగనన్న విద్యా దీవెన కింద రూ.339 కోట్లు, జగనన్న వసతి దీవెన కింద రూ.143 కోట్లు జమ చేశామన్నారు. అమ్మ ఒడి కింద జిల్లాలో 1.73 లక్షల విద్యార్థుల తల్లుల ఖాతాలకు రూ. 259 కోట్లు అందించామన్నారు. మనబడి నాడు-నేడు కార్యక్ర మంలో 1531 పాఠశాలల్లో రూ.429 కోట్లతో మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. రైతు భరోసా కిం ద రూ.412 కోట్లు రైతుల ఖాతాలకు జమ చేశామని, రైతు భరోసా కేంద్రాల ద్వారా నాణ్యమైన విత్త నాలు, పురుగుమందులు, ఎరువులు, వ్యవసాయ పరికరాలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా జడ్జి పురుషోత్తం కుమార్, జిల్లా పరిషత్ చైర్‌ప ర్సన్ ఘంటా పద్మశ్రీ, ఎంపీ కోటగిరి శ్రీధర్, ఎమ్మెల్సీ షేక్ సాబ్జి, కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, ఎస్పీ డి.మేరీ ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి, అసిస్టెంట్ కలెక్టర్ శ్రీపూజ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న స్టాల్స్

77వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా పలు ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ఆకట్టుకు న్నాయి. ఏలూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన వివిధ ప్రభుత్వ స్టాల్స్‌ను మంత్రి పినిపే విశ్వరూప్, కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, జిల్లా ఎస్పీ మేరీప్రశాంతి, జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి, సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డీఆర్‌ఓ ఏవీఎస్‌ఎస్ మూర్తి, ఆర్డీఓ కె.పెంచలకిషోర్ సందర్శించారు. వ్యవసాయ, ఉద్యాన, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ, మెప్మా, మత్స్య, పశు సంవర్ధక శాఖలు సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ, దిశ, మైక్రో ఇరిగేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌లో ఆయా శాఖల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్ర మాల ప్రగతిని ప్రదర్శించారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఏ ఆధ్వ ర్యంలో 572 మహిళ గ్రూపులకు రూ.72.95 కోట్ల బ్యాంక్ లింకేజ్ రుణాలు పంపిణీ చేశారు. పీఎంఎఫ్‌ఎం ఈ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ సభ్యులకు రూ.31.25 లక్షల ఆర్థిక సాయం అందించారు. స్టాల్స్‌లో వ్యవసాయశాఖ ప్రథమ స్థానంలో నిలవగా.. ద్వితీయ స్థానంలో డీఆర్‌డీఏ, తృతీయ స్థానంలో పశుసంవర్ధక శాఖలు నిలిచాయి.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

వేడుకల సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాం స్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సెయింట్ థెరిసా హైస్కూల్‌కు చెందిన జి.రాఘ నందిని గిటా ర్‌తో ఆలపించిన వందేమాతరం గీతం అలరించిం ది. కస్తూర్బా బాలికోన్నత పాఠశాల విద్యార్థినుల ఒకే ఒక్క దేశం ప్రదర్శన, శ్రీ శర్వాణి విద్యార్థుల మిలేసుర్ మేరా తుమ్హారా ప్రదర్శన ఆకట్టుకుంది. కుక్కునూరు, వేలేరుపాడుకు చెందిన కేజీబీవీ విద్యా ర్థినులు ప్రదర్శించిన డొల్ బాజీ నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. సురేష్ చంద్ర బహుగుణ పాఠశాల విద్యార్థులు ఐటీడీఏ బోడిగూడెం విద్యార్థినులు, సీఆ ర్‌ఆర్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు, సమగ్ర శిక్ష విద్యార్థి నులు, గోపన్నపాలెం వ్యాయమ ఉపాధ్యాయ శిక్షణా కళాశాల విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో పోలీసుల గౌరవవందనం స్వీకరిస్తున్న ఇన్‌చార్జి మంత్రి పినిపే విశ్వరూప్



మార్చ్ ఫాస్ట్ చేస్తున్న పోలీసులు



గౌరవ వందనం చేస్తున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి పినిపే విశ్వరూప్, చిత్రంలో ఎంపీ కోటగిరి శ్రీధర్, కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, ఎస్పీ మేరీ ప్రశాంతి



గిరిజనుల సంప్రదాయ నృత్యం





దేశ నాయకుల వేషధారణలో చిన్నారులు

అలరించిన ప్రగతి శకటాలు

ఏలూరు(మెట్రో): పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో మంగళవారం వివిధ ప్రభుత్వ శాఖలు సాధిం చిన ప్రగతిని తెలియజేస్తూ ప్రదర్శించిన శక టాల ప్రదర్శన ప్రజలను ఆకట్టుకుంది. వ్యవసా యం, పశు సంవర్ధక, జిల్లా గ్రామీణాభివద్ధి సం స్థ, గృహ నిర్మాణ సంస్థ, వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, పోలీసు, దిశ, గ్రామీణ నీటి సరఫరా, గిరిజన సంక్షేమం, ఏలూరు నగరపాలక సంస్థ, విద్యా శాఖ, రాష్ట్ర విపత్తుల నివారణ తదితర శాఖలు చేపడుతున్న కార్యక్రమాలపై రూపొందించిన శకటాలు ప్రజ లను ఆసక్తిగా తిలకించారు. జిల్లాలో విద్యాభి వృద్ధికి తీసుకున్న చర్యలు, డిజిటల్ విద్యా విధా నం, నాడు-నేడు కార్యక్ర మాలపై రూపొందించిన శకటానికి మొదటి బహుమతి లభించింది. గిరిజన సంక్షేమంపై శకటానికి ద్వితీయ బహుమతి లభించింది. జగనన్న ఇళ్లు పథకం, దిశ శకటాలకు తృతీయ బహుమతి లభించింది. 'దిశ ' యాప్, 'దిశ ' వాహనాలు, 'దిశ ' రక్షణ సిబ్బందితో రూపొందించిన శకటాలకు మూడవ బహుమతి లభించింది.



జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ శకటం



వైఎస్సార్ రైతు భరోసా శకటం

ఏలూరు కలెక్టరేట్‌లో జెండా ఆవిష్కరణ

ఏలూరు(మెట్రో): స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లో మంగళవారం కలె క్టర్ వె.ప్రసన్న వెంకటేష్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. తొలుత మహాత్మాగాంధీ విగ్ర హానికి పూలమాల వేసి నివా ళులు అర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్య్రం వచ్చి 75 సంవ త్సరాలు పూర్తి చేసుకున్న నేప థ్యంలో దేశమంతటా ఆజాదీ కా అమృత్ మహోత్సవాలను, హర్ ఘర్ తిరంగా కార్యక్రమా లను నిర్వహించుకున్నామన్నారు. ఈ నెల 9 నుంచి నా భూమి-నా మట్టి కార్యక్రమాలను నిర్వ హించామన్నారు. ప్రతి ఒక్కరూ దేశ సమగ్రత, సమై క్యతలకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి, రెవెన్యూ అధికారి ఏవీఎస్ఎస్ మూర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జీవీవీ సత్యనారాయణ, బీసీ సంక్షేమాధికారి ఆర్‌వీ నాగరాణి, డీఎస్‌ఓ ఆర్ఎస్ఎస్‌రాజు, సెట్‌వెల్ సీఈఓ మెహరాజ్ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో మహాత్మాగాంధీకి నివాళులర్పిస్తున్న కలెక్టర్ ప్రసన్న వెంకటేష్



ఎస్పీ బంగ్లాలో జాతీయ జెండా ఆవిష్కరించి గౌరవ వందనం చేస్తున్న ఎస్పీ మేరీ ప్రశాంతి

ఎస్పీ కార్యాలయంలో..

ఏలూరు టౌన్: సమర యోధుల త్యాగాలను మరిచి పోకుండా దేశ రక్షణ, సమగ్రతకు ప్రతి ఒక్కరూ కృ షి చేయాలని ఏలూరు జిల్లా ఎస్పీ డీ.మేరీ ప్రశాంతి చెప్పారు. ఏలూరులోని ఎస్పీ బంగ్లా, అమీనాపే టలోని సురేష్‌చంద్ర బహుగుణ ఇంగ్లిష్ మీడియం స్కూల్లో 77వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం చేశారు. సురేష్ చంద్ర పోలీస్ స్కూల్లో చిన్నారులు దేశ నేతల వేషధారణలో ఎస్పీ మేరీప్రశాంతికి గులాబీ పూలను అందించారు. చిన్నారుల ప్రదర్శనలు ఆకట్టుకు న్నాయి. ఎస్పీ మాట్లాడుతూ దేశ ప్రజలకు స్వేచ్ఛ, శాంతియుత జీవనాన్ని కల్పించేందుకు ఎంతోమంది మహనీయులు తమ ప్రాణాలను తృణప్రాయంగా వదులుకున్నారని తెలిపారు.

పోలీసు శాఖ గౌరవ వందనం

ఏలూరు(మెట్రో): పరేడ్ గ్రౌండ్ లో స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా పోలీసు శాఖకు చెందిన 6 విభాగాల కంటింజెంట్‌లు ఇన్‌చార్జి మంత్రి పినిపే విశ్వరూప్‌కు గౌరవ వందనం అందించారు. ప్లాటూన్ కమాండర్ కె.వెంకటేష్, ఎం.భాస్కరరావు సారథ్యంలో ఆర్మ్‌డ్ పోలీస్ బృందం, సివిల్ పోలీస్ కంటింజెంట్ విభాగం ప్లాటూన్ కమాండర్ షైక్ మదీనా బాషా, వై.కే.దానం ఆధ్వర్యంలో, సివిల్ మహిళా పోలీస్ కంటింజెంట్ విభాగం ప్లాటూన్ కమాండర్ ఎల్.ఎస్.గాయత్రీ, ఎం.రామారావుల ఆధ్వర్యంలో, హోమ్ గార్డ్స్ కంటింజెంట్ విభాగం ప్లాటూన్ కమాండర్ ఎస్.శ్యాం, ఎన్.సుబ్బయ్యల ఆధ్వర్యంలో, ఎన్.సి.సి.బాయ్స్ కంటింజెంట్ విభా గం ప్లాటూన్ కమాండర్ పి.నిర్మల్, టి.దీక్షిత్ ఆధ్వర్యంలో, ఎన్.సి.సి. బాలికల కంటింజెంట్ విభాగం ప్లాటూన్ కమాండర్ కుమారి కె.రాజరా జేశ్వరి, కుమారి ఏ.గీతాంజలి, ఆధ్వర్యంలో గౌరవ వందనం చేశారు.

రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలి

ఏలూరు (టూటౌన్): రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడేం దుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఉమ్మడి పశ్చి మగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పు రుషోత్తం కుమార్ కోరారు. ఏలూరు జిల్లా కోర్టు ఆవరణలో 77వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ గౌరవ వందనం స్వీకరించి, మహాత్మాగాంధీ చిత్రప టానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనం తరం జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ న్యాయస్థానాల్లో కక్షిదారులకు సేవలు మెరుగుపరచడానికి ఆన్‌లైన్‌లో కేసులు అప్ లోడ్ చేస్తున్నట్లు తెలిపారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు, బార్ అసోసియేషన్ సభ్యులు, వివిధ శాఖల అధికారుల సమన్వయంతో లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కరిస్తున్నామ న్నారు. జడ్జిలు జి.రామ్ గోపాల్, పి.మంగాకుమారి, ఎం.సునీల్ కుమార్, కేవీవీ బుల్లి కృష్ణ, పి.విజయ, డీఎల్‌ఎస్‌ఏ కార్యదర్శి జి.రాజేశ్వరి, హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యులు బీవీ కృష్ణారెడ్డి, బార్ అసోసియే షన్ అధ్యక్షుడు విజయ్ కుమార్ పాల్గొన్నారు.



జిల్లా కోర్టు ఆవరణలో జెండా వందనం చేస్తున్న ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్

క్లుప్తంగా

రాట్నాలమ్మకు బంగారు సూత్రాల సమర్పణ

పెదవేగి: మండలంలోని రాట్నాలకుంటలో ఉన్న శ్రీ రాట్నాలమ్మ అమ్మవారికి ఏలూరు పట్టణానికి చెందిన మోటపర్తి సూర్యనారాయణ దంపతులు వారి మనవడి అన్నప్రాసన సందర్భంగా మంగళవారం అమ్మవారికి సుమారు ఐదున్నర కాసుల బంగారు సూత్రాలు సమర్పించారు. ఈ సూత్రాలను ఆలయ చైర్మన్ చల్లగొళ్ళ వెంకటేశ్వరరావుకు అందజేశారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఈఓ ఎస్.సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

మద్దిలో భక్తుల రద్దీ



క్యూలైన్‌లో బారులు తీరిన భక్తులు

జంగారెడ్డిగూడెం రూరల్: మండలంలోని గురవాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయస్వామి వారిని మంగళవారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు స్వామి వారిని తమలపాకులతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. 108 ప్రదక్షిణలు చేసి భక్తులు తమ మొక్కులను తీర్చుకున్నారు. జంగారెడ్డిగూడెం మున్సిపల్ కమిషనర్ పి. భవానీ ప్రసాద్ స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ కమిషనర్ భవానీ ప్రసాద్ శేషవస్త్రాన్ని కప్పి సత్కరించారు. వివిధ రూపాల్లో మంగళవారం స్వామి వారికి ఆదాయం రూ.1,52,231 వచ్చినట్లు ఈఓ ఆకుల కొండలరావు తెలిపారు. అలాగే 1,000 మంది భక్తులు స్వామి వారి అన్నప్రసాదాన్ని స్వీకరించారని వివరించారు.

సేవలకు సలాం

● ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు అవార్డులు ● దాదాపు 149 మంది అధికారులకు అవార్డుల అందజేత

77వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో మెరుగైన పనితీరు కనబర్చిన 21 మంది జిల్లా అధికారులకు, 128 వివిధ శాఖల ఉద్యోగులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి పినిపే విశ్వరూప్ ప్రశంసాపత్రాలను అందజేశారు. స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆరుగురు పోలీస్ సిబ్బందికి పోలీస్ సేవా పతకాలను బహూకరించారు. వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులకు కూడా ప్రశంసా పత్రాలను అందజేశారు. సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో పద్మశ్రీ అవార్డు పొందిన అబ్బిరెడ్డి నాగేశ్వరరావును మంత్రి పినిపే విశ్వరూప్ సత్కరించారు.

– ఏలూరు (మెట్రో), ఫొటోలు: సాక్షి ఫొటోగ్రాఫర్, ఏలూరు



నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్‌కు అవార్డు అందిస్తున్న ఇన్‌చార్జి మంత్రి విశ్వరూప్



కె.పెంచల కిషోర్ (ఆర్‌డీఓ, ఏలూరు), ఎం. ఝాన్సీరాణి (ఆర్‌డీఓ, జంగారెడ్డిగూడెం), పి.సాల్మన్ రాజు (ఎస్ఈ, ఏపీఈపీడీసీఎల్), ఎం. సదాశివరావు (ఈఈ), ఆర్ఎస్ఎస్ సత్యనారాయణరాజు (డీఎస్ఓ), కె.మంజుభార్గవి (డీఎం, సివిల్ సప్లయ్స్), కె.విజయరాజు (పీడీ, డీఆర్‌డీఏ), జీవీ సత్యనారాయణ (స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, కేఆర్ఆర్‌సీ), బి.ప్రభాకరరావు (డీవైఈఓ), సీహెచ్ రత్నబాబు (డీఎఫ్ఓ), ఎం.హిమశైలజ (డీఎఫ్ఓ, ఎస్‌డబ్ల్యూ), కె.శ్రీనివాసరావు (ఎస్ఈ, ఇరిగేషన్), ఎం.మహేంద్రనాథ్ (ఏడీ, మార్కెటింగ్)



ఎం.నాగేశ్వరరావు (డీఐఓ), ఎన్ఎస్.కృపావరం (జిల్లా మైనార్టీ ఆఫీసర్), ఎస్.వెంకటకృష్ణ (కమిషనర్, ఏలూరు), ఆర్‌వీఎస్ రామచంద్రరావు (డీపీఆర్ఓ), ఎండీ మెహ్రాజ్ (సీఈఓ, సెట్‌వెల్), జి.శ్రీనివాస్ (సీపీఓ), చల్లన్న దొర (సూపరింటెండెంట్), జి.శ్రీధర్ (డీటీ), కేవీవీ సాయిప్రవీణ్ (సీసీ), సీహెచ్ యశ్వంత్ (సీనియర్ అసిస్టెంట్), ఎం. రవిచంద్ర (సీనియర్ అసిస్టెంట్), సీహెచ్ దీప్తి శిరీష (జూనియర్ అసిస్టెంట్), కె.పోసుకుమార్, (జూనియర్ అసిస్టెంట్)



ఎన్ఎస్ఎల్ వెంకటేశ్వరరావు (కలెక్టరేట్), షేక్ రాజ్ ముస్తాఫ్ (కలెక్టరేట్), పి.సత్యనారాయణ (కలెక్టరేట్), ఎం.శివనాగరాజు (కలెక్టరేట్), కె.పోసరావు (కలెక్టరేట్), డి.సునీల్ కుమార్(కలెక్టరేట్), సయ్యద్ సజ్జిద్ (కలెక్టరేట్), పి. రమేష్, (డీటీ), సీహెచ్ రమ్య సుధ, (జూనియర్ అసిస్టెంట్), డి.సింహాచలం (వీఆర్ఓ), ఎం. జీవన్‌కుమార్ (సర్వేయర్), డీవీవీ ప్రసాద్ (వీఆర్ఓ), ఆర్.నాగరాజు (డీటీ), వై.అమర్నాథ్ (వీఆర్ఓ), పి.మాధవి, డీటీ



ఎ.శ్రీనివాసరావు (జీఎస్), బి.మురళీకృష్ణ (తహసీల్దార్), ఎస్కే సంషూద్దీన్ (డీటీ), జె.శ్రీను నాయక్ (ఎంఆర్ఐ), సయ్యద్‌చాంద్ బాషా (వీఆర్ఓ), ఐ.కాంతమ్మ (ఎంఆర్ఐ), టి.స్వరూపారాణి (వీఆర్ఏ), పి.నవీన్ (వీఆర్ఓ), బి.వెంకట సుబ్బారావు (డీటీ), కె.ఇంద్రశ్రీనివాసరావు (దిశ, సీఐ), ఎంవీ సుభాష్ (సీఐ, నిడమర్రు), పి. రాజేష్ (సీఐ, జంగారెడ్డిగూడెం), సీహెచ్ కృష్ణ (ఎస్సై, పెదపాడు), ఎస్ఎస్ఎస్ పవన్‌కుమార్ (ఎస్సై, పోలవరం), కె.వెంకటేష్ (ఆర్ఎస్సై)



జి. శేఖర్‌బాబు (డీపీఓ ఆఫీస్), ఎస్ఎస్ రాజ్‌కుమార్ (ఏఎస్సై), జి. దిలీప్‌కుమార్ (ఏఎస్సై), కె.నాగరాజు (హెచ్‌సీ), కె.స్వామి (ఎస్సై), ఎస్.వెంకటేశ్వరరావు (డీపీఓ ఆఫీస్), పి.శ్రీనివాసన్ (డిప్యూటీ ఈఈ), కొడాలి వెంకటేశ్వరరావు (వార్డర్), ఎం. దుర్గాశ్రీకాంత్ (వార్డర్ సబ్‌జైల్), ఎస్పీ ఉషారాణి (ఏఓ), ఏఎస్‌వీఎస్ బాపూజీ (మేనేజర్), బి.కృష్ణవేణి (జూనియర్ అసిస్టెంట్), కె.చంద్రశేఖర్ (అసిస్టెంట్ మేనేజర్), ఎ.కోటేశ్వరరావు (డీఈఈ), ఐ.ప్రేమ్‌కుమార్, (ఏఈ)



ఎ.శ్రీనివాస్ (డీఆర్), ఎన్.లక్ష్మణ్‌బాబు (ఏఎస్ఓ), బి. శ్రీనివాసరావు (ఎఫ్‌డీఓ), జి.మోహనరావు (ఈఓ), పి.ప్రసాదరావు (జూనియర్ అసిస్టెంట్), డి.రాజశేఖర్ (ఏరియా కోఆర్డినేటర్), ఇ.వేణుగోపాల్ (ఏపీఎం), జి.బాబూరావు (జూనియర్ అసిస్టెంట్), బీఎల్ నర్సింహారావు (ఇన్‌స్పెక్టర్), ఎం.కళావతిబాయ్ (హైడ్రోలజిస్టు), ఎల్.అరుణశ్రీహారిక (సెక్రటరీ), వి.రాణి, (డీఈఈ), వి.శేఖర్ (ఏఈ), వి.ప్రశాంతి (డీఈఓ), కె.నాగరాజు (ఏఈ)



సీహెచ్ రాంబాబు (సూపర్‌వైజర్), లీలా ప్రసాద్ (మెడికల్ ఆఫీసర్), పూర్ణ శ్రీనివాస్ (మెడికల్ ఆఫీసర్), ఎం. రత్నకుమారి (స్టాఫ్ నర్స్), ఎస్. రామాంజనేయులు (పిల్లల వైద్యులు), కె.చినవీర్రాజు (సైకాలజిస్టు), పి.లక్ష్మి(డీపీఏ), ఎస్కే రేష్మా (ఎంఎల్‌హెచ్‌పీ), కె.కార్తీక్ (డీసీఓ), టి.విజయ్‌బాబు (డీఎం), కె.గణేష్ (జెడీఎం), బి.ఝాన్సీరాణి (టీఈ), ఎన్. విజయచంద్ర, సూపరింటెండెంట్, ఎండీ షరీఫ్ (ఈడీ), పి.సత్యనారాయణ (టీఏ)

కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో 'హై టీ'



హైటీ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏలూరు రేంజ్ డీఐజీ జీవీజీ అశోక్ కుమార్

ఏలూరు(మెట్రో): భవిష్యత్‌లో కూడా అధికారులందరూ కలిసిమెలిసి పనిచేసి ఏలూరు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఏలూరు రేంజ్ డీఐజీ జీవీజీ అశోక్ కుమార్ అన్నారు. జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం సాయంత్రం 'హై టీ'కార్యక్రమం చక్కని ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించారు. జిల్లా అధికారులు కుటుంబ సభ్యులతో కలిసి కార్యక్రమానికి హాజరయ్యారు. డీఐజీని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా డీఐజీ అశోక్ కుమార్ మాట్లాడుతూ 77వ స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేస్తూ ఏలూరు జిల్లా అధికారుల్లో మంచి టీం స్పిరిట్ ఉందని, వరదలు వంటి విపత్తు సమయాలలో అధికారులు సమన్వయం, అంకితభావంతో పనిచేశారన్నారు. అదే దృక్పథంతో భవిష్యత్‌లో కూడా జిల్లాను అభివృద్ధి దిశలో నిలిపేందుకు కృషి చేయాలన్నారు. జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి, ఇరిగేషన్ ఎస్ ఈ శ్రీనివాసరావు, డా. ఏవీఆర్ మోహన్, ఏలూరు ఆర్డీఓ కె. పెంచెల్ కిషోర్, జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి, ఐటీడీఏ పీఓ ఎం.సూర్యతేజ, డీఎఫ్ఓ రవీంద్ర దామా, నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, అసిస్టెంట్ కలెక్టర్ శ్రీపూజ, జిల్లా రెవెన్యూ అధికారి ఏవీఎస్ఎస్ మూర్తి, ఆర్డీఓ ఝాన్సీ రాణి, జెడ్పీ సీఈఓ కె.రవికుమార్ పాల్గొన్నారు.

రాష్ట్ర సమగ్రాభివృద్ధికి సీఎం జగన్ కృషి

ఎంపీ కోటగిరి శ్రీధర్



ముప్పర్తిపాడు గ్రామ సచివాలయ నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ శ్రీధర్, ఎమ్మెల్యే వాసుబాబు

గణపవరం: ప్రజా సంక్షేమంతో పాటు గ్రామాల్లో శాశ్వత ప్రభుత్వ భవనాలు సమకూర్చుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నారని ఏలూరు పార్లమెంట్ సభ్యులు కోటగిరి శ్రీధర్ అన్నారు. మంగళవారం గణపవరం మండలంలో రూ.3.45 కోట్లు నిధులతో జరిగిన పలు అభివృద్ధి పథకాల ప్రారంభోత్సవంలో ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నిర్వహించిన సమావేశాల్లో ఎంపీ శ్రీధర్ మాట్లాడుతూ దేశంలో తొలిసారి గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి అన్ని శాఖల అధికారులను గ్రామంలోనే అందుబాటులో తీసుకు వచ్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో గ్రామ సచివాలయాలకు, వైఎస్సార్ విలేజ్ క్లీనిక్‌లకు, రైతు భరోసా కేంద్రాలకు ప్రభుత్వం సొంత భవనాలు నిర్మిస్తుందన్నారు. ఈ సందర్భంగా కాశిపాడు గ్రామంలో రూ.43.60 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం నూతన భవనం, గడపగడపకు ప్రభుత్వం నిధులు రూ.12 లక్షలతో నిర్మించిన సీసీ రహదారులను, కోమర్రు గ్రామంలో రూ.43.60 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం భవనం, రూ.23.94 లక్షలతో నిర్మించిన రైతుభరోసా కేంద్రం, రూ.60 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన సీసీ రహదారులను ఎంపీ శ్రీధర్ ఎమ్మెల్యే వాసుబాబుతో కలిసి ప్రారంభించారు. ముప్పర్తిపాడు గ్రామంలో దివంగత నేత వైఎస్సార్ విగ్రహం ఆవిష్కరణతోపాటు దాత కర్రి రాధాలక్ష్మి, శ్రీనివాసరెడ్డి సౌజన్యంతో రూ.5 లక్షలతో నిర్మించిన గ్రామ ముఖద్వారం, రూ.12 లక్షల గడప గడపకు నిధులతో నిర్మించిన సీసీ రహదారులు, రూ.43.60 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనం, రూ.23.94 లక్షలతో నిర్మించినత తరైతు భరోసా కేంద్రం, రూ. 20.80 లక్షల నిధులతో వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనం, కొత్తపల్లి గ్రామంలో రూ.43.60 లక్షలతో నిర్మించిన గ్రామసచివాలయం భవనం, రూ.23.94 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ అర్ధవరం రాము, జెడ్పీటీసీ సభ్యురాలు దేవరపు సోమలక్ష్మి, మండల కన్వీనర్ దండు రాము, సర్పంచ్‌లు కోట నాగేశ్వరరావు, కేశవరపు శైలజ, కర్రి రాధాలక్ష్మి శ్రీనివాసరెడ్డి, మద్దాల రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగి ఆత్మహత్య



శిరీష

నూజివీడు: విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామ సచివాలయం–1లో మహిళా సంరక్షణ కార్యదర్శిగా పని చేస్తున్న గుణదల శిరీష(30) భర్త వేధింపులు తాళలేక సోమవారం అర్ధరాత్రి నూజివీడులోని తన పుట్టింటిలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఆత్మహత్య చేసుకోవడానికి ముందు నాలుగు పేజీల సూసైడ్ నోట్ రాసింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గుణదల శిరీషకు ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట మండలం తాతకుంట్లకు చెందిన గద్దల వెంకటేశ్వరరావుతో 2018 ఆగస్టులో వివాహమైంది. వివాహమైన నాటి నుంచి నిత్యం అనుమానంతో శిరీషను వేధించేవాడు. ఆ తరువాత కొంతకాలానికి పాప పుట్టింది. 2019 నవంబరులో నున్న సచివాలయం–1లో మహిళా సంరక్షణ కార్యదర్శిగా ఉద్యోగం రావడంతో నున్నలో ఇల్లు అద్దెకు తీసుకుని నివాసం ఉండేవారు. ఇద్దరి మధ్య పలుమార్లు గొడవలు జరుగుతుండడంతో పెద్దలు పలుమార్లు సర్దిచెప్పి కాపురానికి పంపించేవారు.అయితే మూడు రోజుల క్రితం తలపై కొట్టడంతో తీవ్ర గాయమైంది. దీంతో శిరీష నూజివీడులోని తన పుట్టింటికి వచ్చింది. తరువాత తన అన్నను పాపను తీసుకురమ్మని పంపగా వారు పంపలేదు. దీంతో చేసేదేమీ లేక తాను చనిపోయిన తర్వాత పాపను బాగా చూసుకోవాలని తన అన్నను కోరుతూ సూసైడ్ నోట్ రాసింది. తన ఆత్మహత్యకు తన భర్తతో పాటు అత్త మామలు, ఆడబిడ్డ, చిన్న అత్తలు కారణమని లెటర్‌లో పేర్కొంది. మంగళవారం ఉదయం 6 గంటల సమయంలో ఆమె అన్న ఆమె గదిలోకి వెళ్లగా ఉరివేసుకుని ఉండడంతో వెంటనే అందరిని పిలిచి చెప్పడంతో పాటు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై శివనారాయణ బాపూనగర్‌లోని సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. డీఎస్పీ ఈడే అశోక్‌కుమార్‌గౌడ్ ఏరియా ఆసుపత్రికి చేరుకుని ఆమె కుటుంబ సభ్యులను అడిగి వివరాలు సేకరించారు. సూసైడ్ లేఖ ఆధారంగా, మృతురాలి అన్న గుణదల కాశీ విశ్వనాథ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఏపీ పాస్టర్స్ ఫెడరేషన్ తాత్కాలిక కేంద్రం ప్రారంభం



ఏపీ పాస్టర్స్ ఫెడరేషన్ షన్ తాత్కాలిక కేంద్రంలో బిషప్‌లను ఆహ్వానిస్తున్న దృశ్యం

ఏలూరు (టూటౌన్): ఏపీ పాస్టర్స్ ఫెడరేషన్ తాత్కాలిక కేంద్ర, ఏలూరు జిల్లా కార్యాలయాన్ని స్థానిక ఫైర్‌స్టేషన్ సెంటర్‌లోని హోటల్ గ్రాండ్ ఆర్యలో ఉన్న ఫ్రంట్ క్యాబిన్‌లో మంగళవారం ప్రారంభించారు. ఫెడరేషన్ ఫౌండర్ అండ్ జనరల్ సెక్రెటరీ పి.జీవన్ కుమార్ మణిపూర్‌లో క్రైస్తవులపై జరుగుతున్న పరిస్థితులను ఉద్దేశించి రచించి, స్వరపర్చిన పాటను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిషప్ పి.జయరావు, బిషప్ ఎస్‌జేఎస్‌డీ రాజు, ఐసీఎం డయాసీస్ ఏలూరు బిషప్ కె.శాంతి సాగర్, ఏపీ పాస్టర్స్ ఫెడరేషన్ ఏలూరు జిల్లా అధ్యక్షులు ఇ.రత్న ప్రసాద్, కార్యదర్శి జోసెఫ్ చిక్కాల, విజయానంద్, కరుణ బాబు, జి.జాన్ పీటర్ పాల్గొన్నారు.

పశు పోషణ.. ఆరోగ్య సంరక్షణ





చింతలపూడి: పశు పోషణలో వాటి ఆరోగ్య సంరక్షణ చాలా ముఖ్యం. పశువుల ఆరోగ్య విషయంలో అశ్రద్ధ వహిస్తే పశువుల ఉత్పత్తి తగ్గిపోయి పాల దిగుబడి పడిపోయే ప్రమాదం ఉంది. ఆవులు సంవత్సరానికి ఒక దూడను, గేదెలు 15 నెలలకు ఒక దూడను అందించగలిగితే పాడి పరిశ్రమ లాభదాయకంగా ఉంటుంది. అలా ఉండాలంటే పశువులకు కావలసిన ఖనిజాలను మేత ద్వారా అందించాలి. పశువుల పెంపకంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కె.లింగయ్య తెలిపారు. శాస్త్రీయ, యాజమాన్య పద్ధతిలో పశుపోషణ చేపడితే అధిక పాల దిగుబడిని సాధించవచ్చునని సూచించారు.

రైతులు పశువుల పాకలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలి. పుష్టికరమైన పశువుల మేత, పరిశుభ్రమైన నీటిని ఎల్లప్పుడూ అందించాలి. దూడ పుట్టిన దగ్గర నుంచి జాగ్రత్తలు పాటించి క్రమం తప్పకుండ టీకాలు వేయించాలి.

గోమార్లు, పిడుదులు, దోమలను నివారించాలి. ప్రతీరోజు ఉదయం, సాయంత్రం పాలు పితికే సమయంలో పశువుల ప్రవర్తన గమనించాలి. అవి అనారోగ్యంగా కనిపిస్తే వెంటనే దగ్గరలోని పశువుల ఆసుపత్రికి తీసుకువెళ్ళి తగిన చికిత్స అందించాలి. ముఖ్యంగా పశువులకు అంటువ్యాధి సోకిన తరువాత చికిత్స చేయించడం వల్ల అంతగా ప్రయోజనం ఉండదు. ఒకవేళ అవి కోలుకున్నా ఉత్పాదక శక్తి తగ్గిపోతుంది. రోగాలు వచ్చాక బాధపడటం కన్నా ముందుగానే సరైన సమయంలో వ్యాధి నిరోధక టీకాలు వేయిస్తే పశువులకు ఎంతో మేలు. ముఖ్యంగా దూడ పుట్టిన దగ్గర నుంచి వ్యాధి నిరోధక టీకాలు వేయిస్తే పెరుగుదల బాగుంటుంది. దూడ పెరిగి పెద్దయ్యాక చూడి కట్టి ఈనిన తరువాత పాల దిగుబడి కూడ బాగుంటుంది.

అంటురోగాలు రాకుండ టీకాలు

గాలికుంటు వ్యాధి

పశువులకు దూడ పుట్టిన రెండు నెలలకు మొదటిసారి వేయించాలి. ఆ తరువాత సంవత్సరానికి రెండు సార్లు టీకాలు క్రమం తప్పకుండ వేయాలి. ఈ టీకాలను మార్చి, ఏప్రిల్, ఆగస్టు, సెప్టెంబర్‌లో వేయిస్తే మంచిది.

పెద్ద రోగం

ఈ వ్యాధి రాకుండ దూడకు 6 నెలల వయసులో మొదటిసారి టీకా వేయాలి. తరువాత జనవరి, ఫిబ్రవరిలో సంవత్సరానికి ఒకసారి టీకా వేయించాలి.

గొంతువాపు

5వ నెలలో టీకా వేయించాలి. మే, జూన్‌లో ప్రతి సంవత్సరానికి ఒక సారి టీకా వేయిస్తే మంచిది.

జబ్బువాపు

7వ నెలలో దూడకు మొదటిసారి వేయాలి. అలాగే మే, జూన్ నెలల్లో సంవత్సరానికి ఒక సారి టీకా వేయించాలి.

దొమ్మ రోగము

దూడకు 6వ నెలలో మొదటి టీకా వేయాలి. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో సంవత్సరానికి ఒకసారి టీకా వేయాలి.

ఈసుడు రోగము

దూడకు 4 నుంచి 6 నెలల వ్యవధిలో టీకాలు వేయించాలి. ఆ తరువాత ఈ వ్యాధి రాకుండ జీవితంలో ఒకసారి ఎప్పుడైనా టీకా వేయించవచ్చు.

థైలేరియాసిస్

దూడ పుట్టిన 4 నెలల తరువాత ఒకసారి , అలాగే సంవత్సరానికి ఒకసారి ఎప్పుడైనా టీకా వేయించుకోవాలి.



డాక్టర్ కె.లింగయ్య, అసిస్టెంట్ డైరెక్టర్